TGTEL/25/A1907


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 304 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.30.05.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## విఫల ప్రయోగం రైతు డిస్కం




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: బోడిగుండుకు మోకాలికి ముడిపెట్టి నడవమంటే గుడ్డెద్దు చేలో పడ్డట్టే ఉంటది యవ్వారం. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేయబోయే రైతు డిస్కం పరిస్థితి అలాగే ఉంది. ఎలాంటి ముందస్తు అంచనాలు లేకుండా తీసుకున్న నిర్ణయం రైతుల పాలిట శాపంగా మారే ప్రమాదముంది. 29,05,779 వ్యవసాయ పంపుసెట్లు, 5,22,479 ట్రాన్స్‌ఫార్మర్లు, 2,61,240 కిలోమీటర్ల వ్యవసాయ ఎల్‌టీ(లోటెన్షన్) లైన్ల నిర్వహణకు అధికారులతో కలిసి మొత్తం 2 వేల మందిని మాత్రమే ప్రభుత్వం కేటాయించింది. ఒక వ్యక్తికి 600 ట్రాన్స్‌ఫార్మర్లు, 3 వేల పంపు సెట్ల నిర్వహణ ఎలా సాధ్యమవవుతుంది. తెలంగాణలో సగటున ఏటా 5 శాతం ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడమో, రిపేర్ అవడమో జరుగుతున్నాయి. రెండు మండలాలకు ఇద్దరు చొప్పున ఉండే విద్యుత్ సిబ్బంది వాటిని మరమ్మత్తు చేయించాలంటే 6 నుంచి 8 నెలల సమయం పట్టే అవకాశం ఉంది. పంటలు ఎండి పోతున్నాయనే ఆదుర్దాలో రైతులే వాటిని కిందికి దించి రిపేర్ చేయించడం, తిరిగి పునరుద్ధరించడం లాంటి చర్యలు పాల్పడే అవకాశం ఉంది. ఫలితంగా రాష్ట్రంలో విద్యుత్ మరణాలు పెరిగే అవకాశం ఉందనే అందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. అలాగే ఎల్‌టీ లైన్ల నిర్వహణ కూడా క్షేత్ర స్థాయి సిబ్బందికి భారంగా మారనుంది. సరైన నిర్వహణ లేక బ్రేక్‌డౌన్ అయ్యే అవకాశాలు కూడా మెండుగా ఉంటాయని నిపుణులు అంటున్నారు.

రెండు డిస్కంల పరిధిలోని వ్యవసాయ విద్యుత్ పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లపై మూడో డిస్కంకు పూర్తి అధికారాలు ఉంటాయి. విద్యుత్ సరఫరాకు గాను వీల్ చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇది రైతు డిస్కంకు అదనపు భారంగా మారనుంది. అలాగే పెట్టుబడి వ్యయానికి మూడో డిస్కం అప్పు చేయాల్సి ఉంటుంది. ఉచిత పథకాలన్నీ మూడో డిస్కంకు బదలాయించడంతో ప్రస్తుతం ఉన్న రెండు డిస్కంలు లాభాల్లోకి వెళ్లే అవకాశం ఉంది. ప్రభుత్వం సకాలంలో బకాయిలు చెల్లించడంపై మూడో డిస్కం మనుగడ అధారపడి ఉంది. రైతు డిస్కం ఏర్పాటులో ఇన్ని సమస్యలున్నప్పటికి ప్రభుత్వం ముందస్తు అంచనా ఎందుకు వేయలేదనేది అందరిని వేధిస్తున్న ప్రశ్న. ఎవరి ప్రయోజనం కోసం సర్కార్ ఇంత ఆదరాబాదరాగా ముందుకు వెళుతోంది. స్టేక్ హోల్డర్లు, విద్యుత్ రంగ నిపుణులతో విస్తృతంగా చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిన ముఖ్యమైన అంశాన్ని ఎందుకు గాలికొదిలేసింది? ఇవన్ని శేష ప్రశ్నలే. నేడు జరగనున్న విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) ప్రజాభిప్రాయ సేకరణలో దీన్ని వ్యతిరేకించాలని రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష?మైన బీఆర్‌ఎస్‌తో పాటు సీపీఐ(ఎం), సీపీఐ తదితర వామ పక్ష? పార్టీలకు చెందిన ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పబ్లిక్ హియరింగ్‌లో ప్రత్యేక్ష?ంగా పాల్గొని తమ వాదనలు బలంగా వినిపించాలని సమాయత్తమవుతున్నాయి.

భారం కానున్న నిర్వహణ

కొత్త డిస్కం పరిధిలోకి రూ.4,929 కోట్ల ఆస్తులతో పాటు రూ.32 వేల కోట్ల అప్పులను ప్రభుత్వం బదిలీ చేసింది. 5,22,479ల డీటీఆర్‌ల ఖరీదు రూ.2,792 కోట్లు కాగా, 2,61,240 కిలోమీటర్ల ఎల్‌టీ లైన్ల విలువ రూ.2,137 కోట్లుగా తేల్చింది. కొత్త డిస్కం పరిధిలోని ప్రతి డీటీఆర్ కు స్మార్ట్‌మీటర్ బిగించనున్నారు. ఒక్కో మీటర్‌కు రూ.25 వేలు అవుతాయని అంచనా వేసి, మొత్తం డీటీఆర్‌ల స్మార్ట్ మీటర్లకు రూ.1,306 కోట్లు అవుతాయని లెక్కతీశారు. రైతులు, గృహజ్యోతి తదితర పథకాలకు ఏటా రూ.16 వేల కోట్ల విద్యుత్ అవసరం అవుతుందని అంచనా. ఈ మొత్తాన్ని సర్కార్ చెల్లిస్తామంటోంది. అయితే విద్యుత్ ఉద్యోగులు, నిపుణుల అంచనాల ప్రకారం రెండు డిస్కం పరిధి నుంచి ఈ మొత్తం దాదాపు రెండింతలు ఉంటుందని అంటున్నారు. ఇప్పటి వరకు మిగిలిన మొత్తం విద్యుత్‌ను అంతర్గతంగా ఇతర వాణిజ్య అవసరాల నుంచి సర్దుబాటు చేస్తున్నా రని చెబుతున్నారు. ఉచితాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న ఈ డిస్కంకు కేవలం రూ.16 వేల కోట్లు మాత్రమే సర్దుబాటు చేస్తే మిగిలిన మొత్తాన్ని ఎలా చెల్లిస్తారో తెలియని పరస్థితి నెలకొంది. దానికి తోడు సర్కార్ చెల్లింపులు ఆలస్యం అయితే నెల వారి జీతాలకు కూడా కటకట ఏర్పటయ్యే అవకాశం ఉంటుందనే అందోళన వ్యక్తమవుతోంది.

కుట్ర కోణం..

రైతు డిస్కం ఏర్పాటులో కుట్ర కోణం దాగుందని రాష్ట్రంలోని రాజీకీయ పార్టీలు, ప్రజ సంఘాలు, విద్యుత్ రంగ నిపుణులు, మేధావులు, పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'ముందస్తు అంచనాలు, ప్రణాళిక లేకుండా, పౌరసమాజంతో ఎలాంటి చర్చలు జరపకుండా రాష్ట్రప్రభుత్వం ఏక పక్షంగా నిర్ణయం తీసుకుంది. తెలంగాణ విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసి ప్రయివేట్ వ్యక్తులకు ధారదత్తం చేయాలని సర్కార్ ప్రయత్నిస్తోంది. రూ.35 కోట్ల అప్పులతో ఏర్పాటు చేసే డిస్కం రైతులకు ఎలా మేలు చేస్తుంది? ఈఆర్‌సీ ఇంకా అనుమతివ్వకుండానే జూన్ 2న రైతు డిస్కంను ప్రారం భిస్తామని సీఎం ఎలా చెబుతారు? కేంద్రం ఒత్తిడి మేరకే రైతు డిస్కంను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలిక ప్రయోజనాల కోసం తెలంగాణ రైతాంగానికి తీరని ద్రోహం చేస్తోంది. రైతు డిస్కంను వేరు చేసి ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌ను ప్రయివేటీకరించే ప్రయత్నం జరుగుతోంది' అనే ఆందోళన పౌర సమాజంలో వ్యక్తమవుతోంది.

విద్యుత్ సంస్థలను ప్రయివేటీకరించేందుకే రైతు డిస్కం

–కె. ఈశ్వర్‌రావు, టీయూఏయూ(సీఐటీయూ), ?రాష్ట్ర అధ్యక్ష?్నలు రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలను ప్రయివేటీకరించేందుకే రైతు డిస్కంను ఏర్పాటు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2003 విద్యుత్ సవరణ చట్టంను అమలు చేసేందుకే రైతు డిస్కం పేరిట ప్రజలను మభ్య పెడుతున్నారు. తాజాగా రాష్ట్ర ప్రభు త్వం ఆర్‌డీఎస్‌ఎస్‌లో చేరడమే ఇందు కు నిదర్శనం. తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ) రైతు డిస్కంకు అనుమతి ఇవ్వద్దు.

ముందస్తు చర్యలేవి?

తుల్జారాం సింగ్, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ ఇంజినీర్స్ ఎంప్లాయిస్ ఫోరం

ముందస్తు చర్యలు చేపట్టకుండా రైతు డిస్కంను ఏర్పాటు చేయడం వల్ల ఎవరికి ప్రయోజనం లేదు. ఏటా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిం చాల్సిన సబ్సీడి రూ.16 వేల కోట్ల మొత్తం ఆలస్యమైతే నిర్వహణ, జీతాలు భారంగా మారుతాయి. ఫలితంగా డిస్కం మరింత అప్పుల్లో కూరుకు పోయే ప్రమాదముంది. ఒక్కో సిబ్బందికి 600 ట్రాన్స్‌ఫార్మర్లు, 3వేల కనెక్షన్ల నిర్వహణ ఎలా సాధ్యం? కొత్త డిస్కం వల్ల రైతులతో పాటు ఉద్యోగులకు ఇబ్బందులు తప్పవు.

## యువ న్యాయవాదులు వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలి




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: యువ న్యాయవాదులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.విజయ్ సేన్ రెడ్డి సూచించారు. స్వచ్ఛంద సంస్థ (ఎన్‌జీఓ) 'పి.ఆర్ ఫౌండేషన్ ఫర్ సొసైటీ వెల్‌నెస్ అండ్ ఎంపవర్‌మెంట్' వ్యవస్థాపకులు, హైకోర్టు న్యాయవాది పోనంపల్లి రవి ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన మూడురోజుల వర్క్‌షాప్‌లో రెండో రోజు కూడా కొనసాగింది. ఈ కార్యక్రమానికి జస్టిస్ బి. విజయ్‌సేన్‌రెడ్డి హాజరై ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా యువ, జూనియర్ న్యాయవాదులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. డ్రాఫ్టింగ్, రెవెన్యూ, సివిల్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, న్యాయవాదుల బాధ్యత, కోర్టులో రాణించే మెళుకువలు సహా పలు అంశాలపై మాట్లాడారు. యువ న్యాయవాదులకు పలు విలువైన సూచనలు చేశారు. వేసవిలో ఇలాంటి వర్క్‌షాప్ నిర్వహించినందుకు ఎన్జీఓను జస్టిస్ బి. విజయ్‌సేన్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు జూనియర్, యువ న్యాయవాదులు పాల్గొని, వక్తలు చెప్పిన విషయాలను ఆసక్తిగా విన్నారు. వర్క్‌షాప్ మూడోరోజైన శనివారం కూడా కొనసాగనుందని ఎన్జీఓ ప్రతినిధులు తెలిపారు.

## ముగిసిన భగీరథ్ పోలీసు కస్టడీ.. చర్లపల్లి జైలుకు తరలింపు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మైనర్ బాలికను లైంగికంగా వేధించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్ పోలీసు కస్టడీ ముగిసింది. భగీరథ్ ను పోలీసులు మూడు రోజుల పాటు విచారించారు. విచారణ ముగియడంతో భగీరథ్ ను పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. అనంతరం కోర్టు ఆదేశాల మేరకు చర్లపల్లి జైలుకు తరలించారు.

## గ్లోబల్ సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి



కందుకూరు :అమృత్ తెలంగాణ: ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును భవిష్యత్‌లో ప్రపంచ స్థాయి గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దుతామని ఐటీ, పరిశ్రమలు , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ, హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్ రెవెన్యూ పరిధిలో ఉన్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు అథారిటీ భవనాన్ని గురువారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని జూన్ 2 లేదా 3 తేదీల్లో నిర్వహిస్తామన్నారు. తేదీపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఇక్కడ తీసుకునే ప్రతి కార్యాచరణా గ్లోబల్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా స్పష్టమైన దృక్పథంతో పనిచేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం వేస్తున్న పునాదులపై రాబోయే రోజుల్లో ఆధునిక నిర్మాణాలు వెలిసేలా చర్యలు తీసుకుంటున్నామని, తమ ప్రభుత్వ హయాంలోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపే నగరంగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కావాలన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. పోలీస్ కమిషనరేట్ ఏర్పాటుతోపాటు గ్లోబల్ ప్రెనవతెలంగాణ–కందుకూరుజెన్స్ కలిగిన ప్రభుత్వ కార్యాలయాలను కూడా ఇక్కడి నుంచే నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. యువత నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక చట్టం ద్వారా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఫ్యూచర్ సిటీ ద్వారా లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగ భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రస్తుతం తాత్కాలిక క్యాంపస్‌లో కొనసాగుతున్న యూనివర్సిటీకి శాశ్వత క్యాంపస్ నిర్మాణం జరుగుతోందని, పనుల పురోగతిని సమీక్షించి పనులను మరింత త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ" నిర్మాణ పనులను మంత్రులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ కె.శశాంక, మహేశ్వరం డీసీపీ కె.నారాయణ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి, టీపీసీసీ కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, సర్పంచులు విస్లావ శ్రీను నాయక్, వెంకటేష్, సురేష్, సరికొండ జగన్, కాకి నరసింహ, పలువురు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాహుల్‌తో గాంధీతో వైఎస్ షర్మిల భేటీ..



హైదరాబాద్ : కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. ఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. షర్మిల కర్ణాటక నుంచి రాజ్యసభ సీటు కోరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. త్వరలో అక్కడ రాజ్యసభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆమె రాహుల్‌తో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతంతో పాటు వివిధ అంశాలపై రాహుల్‌గాంధీ పలు సూచనలు చేసినట్లు షర్మిల 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

## మున్సిపల్ ఎన్నికలకు లైన్ క్లియర్




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: జనగణన జరుగుతున్న సమయంలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయా? జనాభా లెక్కలు పూర్తయ్యేవరకు ఎన్నికలను ఆపాల్సిందేనా? అన్న చర్చకు తెరపడింది. మున్సిపల్ ఎన్నికలకు, జనగణనకు ఎలాంటి సంబంధం లేదని అధికారులు తేల్చేశారు. దీనితో మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను విభజించడంతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడ్డాయి. దీంతో పాటు ఖమ్మం, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్లు, మునగనూరు, మందమర్రి, అచ్చంపేట, నకిరేకల్, కొత్తూరు, సిద్దిపేట మున్సిపాల్టీలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. జనాభా లెక్కల ప్రక్రియతో హైదరాబాద్‌లోని మూడు కొత్త కార్పొరేషన్ల ప్రక్రియతో ఎన్నికలు ఆగిపోతాయనే చర్చ జరిగింది. అయితే జనాభా లెక్కలకు ఎన్నికలకు ఎలాంటి సంబంధం లేదని అధికారులు తేల్చారు. వీటి గడువు ముగిసి దాదాపు నాలుగు నెలలైంది. పాలకవర్గాలు లేకపోవడంతో మున్సిపాల్టీలు ప్రస్తుతం ప్రత్యేక పాలనాధికారులు పర్యవేక్ష?స్తున్నారు. ఈ విధానం ఇలాగే కొనసాగితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోతున్నాయి. అంతేకాకుండా మున్సిపాల్టీలకు ఎన్నికలు నిర్వహించి ఆ తర్వాత కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాల్సివుంది.

దీని ద్వారానే మున్సిపాల్టీల అభివృద్ధి కోసం కేంద్రంతో సంప్రదింపులు చేయాల్సి ఉంటుంది. ఆయా మున్సిపాల్టీల పనితీరు ఆధారంగా కేంద్రం నుంచి గ్రాంట్లు వస్తాయి. ఆర్థిక నిర్వహణ విషయంలో కేంద్రం నిబంధనలను అమలు చేయడం తప్పనిసరి. అప్పుడే మున్సిపాల్టీలకు గ్రాంట్లు వస్తాయని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. కేంద్రం జనాభా లెక్కల నోటిఫికేషన్ కంటే ముందుగానే రాష్ట్రప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్‌ను విభజించడం, సరిహద్దులు గుర్తించడం, ప్రత్యేక అధికారులను నియమించడం, సిబ్బందిని నియమించడం లాంటి చర్యలు తీసుకుంది. దీనితో మున్సిపల్ ఎన్నికలకు ఎలాంటి ధోకా లేదని అధికారులు చెబుతున్నారు. జనాభా లెక్కలు మే, 2027 వరకు కొనసాగనున్న నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విభజించడం, ఎన్నికలకు నిర్వహించడం సరైందికాదంటూ హైకోర్టులో ఫిటిషన్ దాఖలైంది. నిబంధనల ప్రకారం మున్సిపల్ శాఖ అధికారులకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీలు కూడా ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే బీఆర్‌ఎస్ నియోజకవర్గాల వారీగా కార్యకర్తలను సన్నద్ధం చేస్తున్నది. ప్రజలకు కొన్ని వాగ్ధానాలు కూడా చేస్తున్నది. ఆ తర్వాత హైదరాబాద్ పార్లమెంటు పరిధిలో బలంగా ఉన్న ఎంఐఎం నాయకులు బస్తీల్లో తిరుగుతూ ప్రజలను కలుస్తున్నారు.

ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కూడా తన ఎంపీ ల్యాండ్స్ నిధులు ఇచ్చిన చోట పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ గత ఎన్నికల్లో ఇద్దరు కార్పొరేటర్లకు పరిమితమైన అధికార కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తన బలాన్ని పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో నాయకులు రెట్టింపు ఉత్సాహంతో ఉన్నారు. ఎలాగైనా గ్రేటర్ హైదరాబాద్‌ను కైవసం చేసుకునేందుకు పావులు కదుపుతున్నది. ఈ ఎన్నికల కోసం గాంధీభవన్‌లో నిర్వహించిన సమావేశంలో నాయకులు కొట్టుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు కూడా హస్తం పార్టీలో చేరారు. పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. బీజేపీ పార్టీ కూడా తమ బలాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. కానీ అంతర్గత కుమ్ములాటలు, నాయకుల్లో నెలకొన్న విభేదాలతో ఆ పార్టీ కొట్టుమిట్టాడుతున్నది. ఇటీవల జరిగిన మున్సిపాల్టీలకు జరిగిన ఎన్నికల్లో ప్రచారం కోసం పంపిణీ చేసిన నిధులను వ్యయం చేయకుండా చేతివాటం ప్రదర్శించారని ఆరోపణలు వినిపించాయి. దీనితో ఇప్పటికీ హైదరాబాద్‌లో బీజేపీ నాయకత్వం దృష్టి సారించలేకపోతున్నది.

# అధికారులు సమన్వయంతో సర్-2026 ను పక్కాగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ సర్ -2026 ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, సర్ -2026 ప్రక్రియ నిర్వహణ పై సంబంధిత అధికారులకు పూర్తి అవగాహగంతో కూడిన శిక్షణ ఇవ్వాలన్నారు.

రాబోయే 'హ×=-2026' కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఎలాంటి లోపాలు లేకుండా, అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఇందుకు అందించాల్సిన శిక్షణ, సాంకేతిక అంశాలపై ఆయన పలు ముఖ్యమైన మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులతో కలిసి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో 'సర్-2026' విధులను అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు.

క్షేత్రస్థాయిలో ఓటరు జాబితాల పర్యవేక్షణ, సవరణలు, ఇతర సాంకేతిక ప్రక్రియలపై సిబ్బందికి పూర్తి అవగాహన కలిగిఉండాలన్నారు. నిర్దేశిత గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి అన్ని విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్, సమీక్షలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, ఆర్డీవో జగదీశ్వర్ రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ. 30 లక్షల సోయా ఉత్పత్తుల కేంద్రం ను స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా





సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ పక్కన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



సమావేశంలో మాట్లాడుతున్న ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్



సమావేశానికి హాజరైన ప్రజలు

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక "మహిళా వారోత్సవాలు - 2026" సంబరాల్లో భాగంగా శుక్రవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలో ఐకేపీ కార్యాలయ ప్రాంగణంలో మహిళా సంఘాలు, గుడిహత్నూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "సోయా ఉత్పత్తుల తయారీ కేంద్రం" ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు వెడ్మ బొజ్జు తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సోయాబీన్ పంట సాగు విస్తృతంగా ఉన్నప్పటికీ, స్థానిక ప్రాసెసింగ్ యూనిట్లు తక్కువగా ఉండటం వల్ల రైతులు, మహిళలు ఆశించిన స్థాయిలో లబ్ధి పొందలేకపోతున్నారని గుర్తించి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతర్జాతీయ సంస్థ 'ఇక్రిశాట్' (ICRISAT) సాంకేతిక భాగస్వామ్యంతో, రూ. 30 లక్షల వ్యయంతో ఈ సోయా ప్రాసెసింగ్ యూనిట్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. గతంలో ఇంద్రవెల్లి మండలంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ (చిరుధాన్యాల) యూనిట్ తరహాలోనే, ప్రస్తుతం గుడిహత్నూర్, ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, సిరికొండ మండలాల్లో గ్రామీణ మహిళల ఉపాధి కోసం పెరటి కోళ్ల పెంపకం (బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ), మదర్ యూనిట్లు, ఉట్నూర్‌లో ప్రత్యేక క్యాంటీన్ వంటి వినూత్న అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయని వివరించారు. అదేవిధంగా ప్రారంభ బాల్య అభివృద్ధి పై అవగాహన కల్పిస్తూ, గర్భధారణ సమయం నుండి శిశువుకు రెండు సంవత్సరాలు నిండే వరకు ఉండే 1000 రోజులు జీవితానికి బలమైన పునాది వంటివని తెలిపారు. ఈ కాలంలో పిల్లల ఎదుగుదల కోసం పోషకాహారం, ఆరోగ్యం, ప్రారంభ విద్య, స్పందనాత్మక సంరక్షణ, భద్రత, తల్లిదండ్రుల శ్రేయస్సు అనే 6 సూత్రాలను పాటించాలన్నారు. గర్భిణులు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని, బిడ్డ పుట్టిన 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తర్వాత అనుబంధ ఆహారంతో పాటు సకాలంలో టీకాలు వేయించాలని సూచించారు. అంగన్‌వాడీ సిబ్బంది గ్రామస్థాయిలో దీనిపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి గారి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. మహిళా సంఘాలను కేవలం రుణాలకే పరిమితం చేయకుండా పారిశ్రామికవేత్తలుగా మార్చడమే ప్రభుత్వ సంకల్పమన్న ఆయన, రానున్న రోజుల్లో ప్రభుత్వ గోదాములు, రైస్ మిల్లుల నిర్వహణ బాధ్యతలను కూడా మహిళలకే అప్పగించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. మహిళా సమాఖ్యల రవాణా, వ్యాపార అవసరాల కోసం ప్రతి మండల కేంద్రానికి ఒక ప్రత్యేక బస్సును కేటాయించబోతున్నామని, అలాగే పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సైతం అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రామ సంఘ భవనాల స్థల సమస్యలను త్వరలోనే సమీక్షించి, ఈ ఏడాది డిసెంబర్ 9 కల్లా అన్ని భవనాల నిర్మాణాలను వంద శాతం పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నూతన పెన్షన్ల పంపిణీని ఘనంగా ప్రారంభించబోతున్నామని తెలిపారు. అనంతరం మండల సమైక్య మహిళా సంఘాల సభ్యులకు 29 లక్షల రూపాయల చెక్కులను కలెక్టర్, ఎమ్మెల్యే లు అందజేశారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్థానిక ఉత్పత్తుల స్టాళ్లను, అలాగే ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ప్రారంభ బాల్య అభివృద్ధి - పోషక సమగ్ర సంరక్షణలో 6 స్తంభాల" అవగాహన సెల్ఫ్ పాయింట్ వద్ద కలెక్టర్, ఎమ్మెల్యే ఫోటోలు దిగా, మహిళలు తయారు చేసిన వివిధ రకాల పోషకాహారలను రుచి చూసి, వారి నైపుణ్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంయుక్త ప్రారంభోత్సవ కార్యక్రమంలో డీఆర్డీవో రవీందర్ రాథోడ్. డిడబ్యూఓ మీల్కా, జడ్పీ సీఈవో రవి. ఏఎంసీ చైర్మన్ ముకాడే ఉత్తమ్, సర్పంచ్ రాథోడ్ మోహన్ సింగ్, ఎంపీడీవో జీవన్ రెడ్డి, ఐకేపీ ఏపీఎం మంజుల, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలని తాసిల్దారులను ఆదేశించిన కలెక్టర్



అమృత్ తెలంగాణ భూ భారతి రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులు, ఎస్ ఐ ఆర్ , మీసేవ అప్లికేషన్స్ పెండింగ్, కోర్టు కేసులు, ధాన్యం కొనుగోలు, వీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మండల తహసీల్దార్ లను ఆదేశించారు. శుక్రవారం వీసీ హాల్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి మండల తాసిల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి, రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు, మీ సేవలో వచ్చిన దరఖాస్తులను దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలన్నారు.. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలన్నారు. ఎస్ ఐ ఆర్ , కోర్టు కేసులు, జనాభా గణన పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ,రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి, మండల తహసీల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు, రవాణాపై జిల్లా కలెక్టర్ రాజర్షిషా సమీక్ష



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జొన్నల అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను, కాంట్రాక్టర్లు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో జొన్నల కొనుగోలు, రవాణా, గోదాముల నిర్వహణ, హమాలీల కేటాయింపులపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జొన్నల కొనుగోలుతో పాటు రవాణా, అన్ లోడింగ్ ప్రక్రియ యుద్ధప్రతిపాదికన పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రవాణా సజావుగా సాగేలా అవసరమైన లారీలను సమకూర్చాలని, గోదాముల్లో తగిన ఏర్పాట్లు ఉండేలా చూసుకోవాలని, హమాలీల కేటాయింపుల్లో ఎలాంటి ఆలస్యం జరగకూడదని, అవసరమైన మేర హమాలీల సంఖ్య పెంచాలని స్పష్టం చేశారు. నిర్దేశిత లక్ష్యాల ప్రకారం పనులు వేగవంతం చేయాలని అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేసిన. విధుల్లో నిర్లక్ష్యం వహించిన కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని కాంట్రాక్టర్లను, అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రూ, రాజేశ్వర్, మార్క్‌ఫెడ్ డీఎం మహేష్ కుమార్, మార్కెటింగ్ అధికారి గజానంద్, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా కార్మిక శాఖ అధికారి ముత్యం, సిడబ్ల్యూసి మేనేజర్ రవి, అలాగే ట్రాన్స్‌పోర్ట్, హమాలీ కాంట్రాక్టర్లు, లారీ అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం అన్లోడింగ్, కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లాలో ధాన్యం అన్లోడింగ్, కొనుగోలు ప్రక్రియను అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఖానాపూర్, కడెం మండలాల్లోని పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసి, క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. ఖానాపూర్ మండలం సత్తనపల్లి గ్రామంలోని ఏఆర్ఎస్ (ARS) రైస్ మిల్లుతో పాటు కడెం మండలంలోని లక్ష్మీ అన్నపూర్ణ రైస్ మిల్లు, నవాబ్‌పేట్, పెద్దబెల్లాల్, నచ్చన్ ఎల్లాపూర్ గ్రామాల్లోని పలు రైస్ మిల్లులను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లుల్లో జరుగుతున్న ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. మిల్లుల నిల్వ సామర్థ్యం, ఇప్పటివరకు అన్లోడ్ చేసిన ధాన్యం వివరాలు, అందుబాటులో ఉన్న ఖాళీ స్థలం, రోజువారీ సగటు అన్లోడింగ్ సామర్థ్యం తదితర అంశాలపై అధికారులను, మిల్లు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిల్లుకు సంబంధించిన పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్లోడింగ్ ప్రక్రియలో ఆలస్యం జరగకుండా అవసరమైన మేరకు ఎక్కువమంది హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని మిల్లు నిర్వాహకులకు సూచించారు. స్థానిక అధికారులు రైస్ మిల్లుల వద్ద అన్లోడింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ, లారీలు త్వరగా ఖాళీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితి తలెత్తకుండా, సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని స్పష్టం చేశారు. మిల్లుల తనిఖీ అనంతరం కడెం మండల తహసిల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కలెక్టర్ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వివరాలు, ఇప్పటివరకు సేకరించిన ధాన్యం, ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం పరిమాణంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో, మిగిలిన ప్రక్రియను కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలు, సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, తహశీల్దార్లు సుజాత, మొయినుద్దీన్, ఎంపీడీవోలు రాధ, అరుణ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాను మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్‌కు వచ్చే జొన్న రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, వెయిటింగ్ ఛార్జీల భారం పడకుండా ధాన్యాన్ని ప్రణాళికాబద్ధంగా తీసుకురావాలని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. గత రెండు రోజులుగా మార్కెట్ కు భారీగా ధాన్యం వాహనాలు రావడం వల్ల రైతులకు ఇబ్బందులు పడుతున్న సందర్భంగా మాట్లాడారు. వాహనాల రద్దీ కారణంగా అనగా 30-06-2026 శనివారంలి రోజున రైతులు ఎవరూ ధాన్యం వాహనాలను మార్కెట్ కు తీసుకురావద్దని కోరారు. గ్రామాలకు గన్నీ బ్యాగులు తీసుకువెళ్లిన రైతులు, తమ ధాన్యాన్ని ఒకేసారి కాకుండా 5 రోజుల పాటు విడతల వారీగా తీసుకురావాలని, ఒక గ్రామంలో 1000 క్వింటాళ్ల ధాన్యం ఉంటే, రోజుకు 200 క్వింటాళ్లు వచ్చేలా రైతులు తమలో తాము చిట్టీలు వేసుకుని ప్రణాళిక చేసుకోవాలని, దీనివల్ల యార్డులో రద్దీ తగ్గుతుందని అన్నారు. గోదాముల్లో అన్‌లోడింగ్ కు ఇబ్బంది లేకుండా జిల్లా కలెక్టర్ కూడా స్పందించి గోదాముల పనివేళలను పెంచడం జరిగిందన్నారు. అనగా 30-05-2026 శనివారం వరకు వాహనాల రద్దీని క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేసే బాధ్యత మాదని స్పష్టం చేసారు.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పని సరి : ప్రేమ్ కరణ్ రెడ్డి

అమృత్ తెలంగాణ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పని సరి అని జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న కట్టంగూర్ ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్ రావు అభినందన సన్మాన సభ శుక్రవారం కట్టంగూర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.అంకితభావంతో పని చేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. జ్ఞాన ప్రకాశ్ రావు ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మంచి అధికాలగా గుర్తింపు పొందారని కొనియాడారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు జ్ఞానప్రకాశ్ రావు ను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి డీపీఓ శంకర్ నాయక్, ఎంపీడీఓల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భూక్యా యాకూబ్ నాయక్, మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, సూపరిండింటెంట్ చింతమల్ల చలపతి, ఏపీఓ కడెం రాంమోహన్, ఏఓ గిరి ప్రసాద్, సర్పంచ్ లు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) పకడ్బందీగా చేపట్టాలి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి






అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుధర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్--2026 పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా సి. సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారమ్‌లను పంపిణీ చేసి, పూర్తి చేసిన వివరాలను సేకరించాలన్నారు. ఓటర్లు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్‌లోనే తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. సూపర్వైజర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారితో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఏఈఆర్‌వోలు (అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు), ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 29, 2026: మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా 99 రోజుల కార్యాచరణలో మహిళా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లక్షెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్ మండల సమాఖ్యల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కిషన్, అధికారులతో కలిసిహాహాస్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళా సమాఖ్య ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణ సదుపాయాల ద్వారా వివిధ వ్యాపారాలలో మహిళలను ప్రోత్సహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. బ్యాంకు లింకేజీ, ఎన్.ఆర్.ఎల్.ఎం., ప్యాడీ కమిషన్, పి.ఎం.ఎఫ్.ఎం.ఈ. పథకాలలో హాజీపూర్ మండలంలో 382 యూనిట్లకు గాను 18 కోట్ల 7 లక్షల రూపాయలు, దండేపల్లి మండలంలో 316 యూనిట్లకు గాను 16 కోట్ల 79 లక్షల రూపాయలు, లక్షెట్టిపేట మండలంలో 512 యూనిట్లకు వారం 18 కోట్ల 23 లక్షల రూపాయలు, మొత్తంగా 1 వేయి 210 స్వయం సహాయక సంఘాలకు 53 కోట్ల 10లక్షల 75 వేల రూపాయలు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా స్వయం సహాయక సంఘ సభ్యులకు రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకుహాహాఅందిస్తున్న అన్ని సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి ద్వారా లబ్ధి పొందిన స్వయం సహాయక సంఘాల మహిళలు, వారు ఆర్జించిన లాభాల నుంచి కొంత శాతం సంఘాల ఖాతాలలో పొదుపు చేయాలని, ప్రతి ఒక్కరికి సమాన లాభం చేకూర్చడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలను అభివృద్ధి చేయడం జరుగుతుందని, కమిటీ సభ్యులు పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచేలా కృషి చేయాలని, పిల్లలు హాజరు శాతం పెంచాలని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నడుస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎలాంటి అవకతవకులకు తావు లేకుండా చూడాలని, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా వేగవంతంగా జరిగేలా చూడాలని తెలిపారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణం రాష్ట్రంలోని మొదటగా పూర్తయిందని, ఈ అవకాశాన్ని సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు, మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయల్ శంకర్ కు దమ్ముంటే ప్రమాణం చెయ్యాలి- గిమ్మ సంతోష్ రావు

## నీపై చేసిన వ్యాఖ్యలకు ప్రమాణం చేయడానికి కంది శ్రీనివాస రెడ్డి సిద్ధం

## ఎమ్మెల్యే సిద్ధంగా ఉంటే ప్రమాణం తేదీ ఖరారు చేయాలని సవాల్




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ : ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి పై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్రాల నగేష్ చేసిన ఆరోపణలను ఖండిస్తున్నట్టు ఆదిలాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు అన్నారు. శుక్రవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ పై తమ నేత కంది శ్రీనివాస రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి అసత్యం లేదన్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ తనను కాంగ్రెస్ ఎమ్మెల్యేగా అనుకోండని పేషీల్లో చెప్పినట్టుగా,, అలాగే ఎన్నికలకు ఆరునెలల ముందు కాంగ్రెస్ లో చేరి రానున్న ఎన్నికలలో ఆ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని పలువురు కౌన్సిలర్లు రాజకీయ నాయకులతో చెప్పింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అందుకే ఎమ్మెల్యే శిఖండి రాజకీయాలు చేస్తున్నాడన్న వ్యాఖ్యలకు కంది శ్రీనివాస రెడ్డి కట్టుబడి జైనథ్ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో సహా తడిబట్టలతో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నాడని నీవు అలాగే నీ కుటుంబంతో కలిసి ప్రమాణం చేయడానికి సిద్ధమా అని సవాల్ విసిరారు. దమ్ముంటే ఆయన అలా మాట్లాడలేదని ప్రమాణం చేసి తన సచ్చీలత నిరూపించుకోవాలని అన్నారు. కంది శ్రీనివాస రెడ్డి పై ఆరోపణలు చేస్తున్న నాగేష్ ఎమ్మెల్యే ను సంప్రదించి ప్రమాణం చేసే తేదీని ఖరారు చేయాలని కోరారు. ప్రమాణం చేసేవరకు బరాబర్ శిఖండి రాజీయాలు చేస్తున్నాడని వ్యభిచార కాజకీయాలు చేస్తున్నాడని విమర్శిస్తూనే ఉంటామన్నారు. అనవసరంగా తమ నేత కంది శ్రీనివాస రెడ్డి పై అవాకులు చవాకులు పేలితే సహించేదీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చరణ్ గౌడ్ , ఇజ్జగిరి సంజయ్, జీషాన్ అలీ, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఖిజర్ పాషా, మాజీ కౌన్సిలర్ బండారి సతీష్ , నాయకులు సింగిరెడ్డి రాంరెడ్డి , తమ్మల చందు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోర్సులను వినియోగించుకోవాలి : యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ అధ్యాపకులు మ్యాదరి రాకేష్




కోరుట్ల, అమృత్ తెలంగాణ మే 29: యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామంలో స్వయం ఉపాధి కోర్సులపై అవగాహన సదస్సు నిర్వహించారు. సంస్థ అధ్యాపకులు మ్యాదరి రాకేష్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు మరియు గ్రామస్తులకు,భారత ప్రభుత్వం, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వారి సహకారంతో మన జగిత్యాల జిల్లాలోని యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు, వయస్సు 19-45 సంవత్సరాల వారు , పదవ తరగతి చదివిన వారికి ఉచిత నైపుణ్య శిక్షణ ఇస్తుందని,ఉచిత శిక్షణ కోర్సులు మగ్గం వర్క్, టైలరింగ్, బ్యూటీషియన్ , పుట్టగొడుగుల పెంపకం, జ్యూట్ బ్యాగుల తయారీ, ఇమిటేషన్ జ్యువలరీ, సిసిటివి ఇన్స్టాలేషన్ , మల్టీ ఫోన్ రిపేరింగ్, ఏసీ అండ్ ఫ్రిజ్ రిపేరింగ్, ఫోటో మరియు వీడియో గ్రాఫి, హౌస్ వైరింగ్ వంటి కోర్సులకు దరఖాస్తు చేసుకొని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు, శిక్షణలో ఉచిత భోజనం మరియు వసతి, శిక్షణకు కావలసిన మెటీరియల్, శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ఇచ్చి, అర్హులైన వారికి బ్యాంకు లోను ఇప్పించడానికి ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ఇట్టి అవకాశాన్ని జగిత్యాల జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని,మరిన్ని వివరాలకి 9502869491 నంబర్ ను సంప్రదించాలని అన్నారు. ఈ సందర్భంగా అయిలాపూర్ గ్రామ సర్పంచ్ ధ్యావనపెల్లి రామకృష్ణ మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు గ్రామీణ ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో టైలరింగ్, సెల్ ఫోన్ రిపేరింగ్, మగ్గం వర్క్, సిసిటివి ఇంస్టాలేషన్ఏసీ అండ్ ఫ్రిజ్ రిపేరింగ్,ఫోటో అండ్ వీడియో గ్రాఫి, హౌస్ వైరింగ్,బ్యూటిషియన్ లాంటి ఎన్నో ఉచిత కోర్సులు ఉన్నాయని ప్రతి ఒక్క నిరుద్యోగ యువతి, యువకులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో అయిలాపూర్ గ్రామ సర్పంచ్ ద్యావనపెల్లి రామకృష్ణ,ఉప సర్పంచ్ వనపర్తి సౌమ్య ,వార్డు సభ్యులు,మహిళలు ,వివోఏ లు,నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్ : జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్






అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 29, 2026: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంచిర్యాల ప్రాజెక్టు అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లకు చిన్నారుల సమగ్ర అభివృద్ధిలో ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్ ప్రాముఖ్యతతో పాటు, శిశువు జీవితంలోని మొదటి 1000 రోజుల కీలకతపై అవగాహన కల్పించడం జరిగిందని. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు, మేధో వికాసానికి ఈ కాలం అత్యంత ముఖ్యమని తెలిపారు. పోషకాహార లోప నిర్మూలన, పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని అంగన్‌వాడీ టీచర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్, తల్లి సంరక్షణ, పోషకాహారం, చిన్నారుల ఆరోగ్యంపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం కార్యక్రమం గోడప్రతులను ఆవిష్కరించి, అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రదర్శించేందుకు అందజేశారు. ఈ కార్యక్రమం మంచిర్యాల ప్రాజెక్టు అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వన్యప్రాణులను సంహరించే వారిని ఉపేక్షించేది లేదు : నలుగురు వేటగాళ్ల అరెస్ట్

## 3 కత్తులు, ఒక బెండింగ్ వైర్, రెండు వాహనాలు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం

## చిన్న మన్నూరు అటవీ ప్రాంతంలో వేటకు : ఇచ్చోడా రూరల్ సీఐ సిహెచ్ రమేష్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు వన్యప్రాణుల సంరక్షణకు భంగం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఇచ్చోడా రూరల్ సీఐ సిహెచ్ రమేష్ తెలిపారు. ఈ క్రమంలో ఈరోజు ఉదయం గుడిహత్నూర్ మండల పరిధిలోని చిన్న మన్నూరు అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడేందుకు వెళ్లిన నలుగురు వ్యక్తులను గుడిహత్నూర్ ఎస్సై మరియు సిబ్బంది అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి 3 కత్తులు, 50 ft పొడవు గల ఒక ఉచ్చు , రెండు మోటార్ సైకిళ్లు , ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

అరెస్టు చేసిన నిందితులు:

1. అల్లకుంట లకన్ (21), తండ్రి లాలయ్య, పిట్టలవాడ, ఆదిలాబాద్.
2. అల్లకుంట తాళయ్య (40), తండ్రి ముకుందరావు, పిట్టలవాడ, ఆదిలాబాద్.
3. అల్లకుంట తిరుపతి (21), తండ్రి పేరాజీ, పిట్టలవాడ, ఆదిలాబాద్.
4. అల్లకుంట నాగయ్య (42), తండ్రి ముకుందరావు, పిట్టలవాడ, ఆదిలాబాద్.

నిందితులపై గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు. వన్యప్రాణులను వేటాడడం, వాటికి హాని కలిగించడం చట్టరీత్యా నేరమని, అటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు వన్యప్రాణుల సంరక్షణలో భాగస్వాములు కావాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వేట కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ ఎస్సై ఎల్ శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు ఇ.హెచ్.ఎస్ కార్డు పొందుటకు 'వెసులుబాటు కల్పించిన ప్రభుత్వం

అమృత్ తెలంగాణ పెన్షనర్ల ఆరోగ్య కార్డు కోసం దరఖాస్తు వివరాలను నమోదు చేయాలని 31 తేదీని చివరి తేదీగా ప్రకటించారని, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్,

జిల్లా అధ్యక్ష, కార్యదర్శి బొమ్మగంటి బాలరాజ్, కడారి రమేష్ ఆలేరు పట్టణంలో శుక్రవారం విలేకర్లకు ప్రకటనలో తెలియజేశారు. వయోవృద్ధులు అనారోగ్యాలతో ఉన్న పెన్షనర్లు ట్రెజరీ కార్యాలయాలకు వెళ్లి హెల్త్ కార్డుల 'వివరాలు సమర్పించుటకు ఇబ్బందులు కలుగుతాయని పెన్షనర్ల సంఘాలు విజ్ఞప్తి చేసిన మేరకు, మెమో ఇష్యూ చేశారన్నారు. ఈ మెమో ప్రకారం గడువు తేదీతో నిమిత్తం లేకుండా హెల్త్ కార్డు లోని వివరాలు నమోదు, పెన్షన్ చెల్లించే అధికారులకు ఎస్ టి ఓ / పిఏఓలకు సమర్పించవచ్చని, ఆరోగ్య కార్డులు సవరణకు అవకాశం ఇచ్చినందుకు వర్షం వ్యక్తం చేశారు. అతి తొందరలో ఐహెచ్ఎస్ కార్డులు( క్యాష్ లెస్) ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ‘గోటు టు విలేజ్ - మాదిగ పల్లెలకు తరలండి



అమృత్ తెలంగాణ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు విద్యా , సంస్థగత నిర్మాణం ,జెండా ఆవిష్కరణల కోసం మాదిగ పల్లెల్లోకి ప్రతి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు వెళ్లి అక్కడి మాదిగ యువతను చైతన్యం చేసే విధంగా ముందుకు సాగాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం శారాజిపేట గ్రామము ఆలేరు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కందుల నరసింగరావు మాదిగ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ.. ఎస్సీల వర్గీకరణ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లు పోరాటం చేసి వర్గీకరణ సాధించుకున్నామని, ఈ సాధించుకున్న వర్గీకరణ ఫలాలను మన జాతి బిడ్డలు అందిపుచ్చుకునేలా వారిని చైతన్యం చేయడం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా “గో టు విలేజ్ మాదిగ పల్లెలకు తరలండి” కార్యక్రమం ఈనెల 25 నుండి మొదలుకొని జూలై 05 వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.విద్య, సంస్థాగత నిర్మాణం, జెండా ఆవిష్కరణలు, గ్రామ స్థాయి కమిటీల బలోపేతం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు.గ్రామాల్లో ఇంకా ఎమ్మార్పీఎస్ కమిటీలు లేని చోట నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని,ఎమ్మార్పీఎస్ గద్దెల నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తూ ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్, విహెచ్పీఎస్ అనుబంధ సంఘాలకు నూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఆడపు కరుణాకర్ మాదిగ,అధికార ప్రతినిధిగా జేరుపోతుల పవన్ కళ్యాణ్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా కంతి మహేష్ మాదిగ, కార్యదర్శిగా మలపురం కిషోర్ మాదిగ, సహాయ కార్యదర్శిగా కంతి రాజకుమార్ మాదిగను ఎంపిక చేశారు.అలాగే కమిటీ సభ్యులుగా ఆడపు వంశీ మాదిగ, పుట్టల సంపత్ మాదిగ, కంతి నవీన్ మాదిగ, కంతి బన్ని మాదిగ, కంతి సుధీర్ మాదిగలను ఎన్నుకున్నారు. ఎమ్మెస్ఎఫ్ గ్రామ అధ్యక్షుడిగా కళ్లెం సాయికుమార్ మాదిగ, అధికార ప్రతినిధిగా ఆడెపు వంశీ మాదిగ, కార్యదర్శిగా పుట్టల అర్జున్ మాదిగ, సహాయ కార్యదర్శిగా కళ్లెపు దీక్షిత్ మాదిగను ఎన్నుకున్నారు.మిటీ సభ్యులుగా బంగారు సాయి తేజ మాదిగ, కళ్లెం రవి మాదిగ, పుట్టల సాగర్ మాదిగ, పుట్టల నితీష్ మాదిగ, చిలుకు సిద్దు మాదిగ, కంతి భాను మాదిగలను ఎంపిక చేశారు. విహెచ్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా పుట్టల దేవేందర్ మాదిగను ఎన్నుకోగా, గ్రామం నుంచి మండల కమిటీలోకి సాయి మాదిగను తీసుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్, విహెచ్పీఎస్ నాయకులు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అదిలాబాద్ మున్సిపాలిటీలో వివిధ డ్వాక్రా మహిళా సంఘాలకు మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ మున్సిపాలిటీలో వివిధ డ్వాక్రా మహిళా సంఘాలకు మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష ద్వారా రుణాల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బండారి అనూష మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం 2026- 27 లో స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వివిధ రంగాలలో, పనులలో అభివృద్ధి చెందుటకు ఆర్థిక సహాయం అందించడం కొరకు మెప్మా హెడ్ ఆఫీస్ నుండి బ్యాంకు లింకేజీ లో 453 గ్రూపులకు 51 కోట్ల 21 లక్షల లక్ష్యాన్ని కేటాయించడం జరిగింది. గత సంవత్సరం అదిలాబాద్ మున్సిపాలిటీ కేటాయించిన లక్ష్యం 416 గ్రూపులకు 44 కోట్ల 16 లక్ష్యలు. ఇచ్చిన లక్ష్యాలకు అగునగా 418 గ్రూపులకు 56 కోట్ల 14 లక్షల ప్రగతిని సాధించడం జరిగింది.

వ్యక్తిగతంగా ఒక పౌరుడు బ్యాంకు ద్వారా లక్ష రూపాయలు రుణం పొందాలంటే సిబిల్, ట్రేడ్ లైసెన్స్, మరి ఇతర డాక్యుమెంట్లు అన్ని అవసరం పడతాయి. కానీ స్వయం సహాయక సంఘాలకు, ప్రభుత్వం మరియు బ్యాంకు ద్వారా త్వరితగతిన అర్హత కలిగిన సంఘాలకు ఎం సి పి ద్వారా 20 లక్షల వరకు రుణాలు అందజేస్తున్నారు. అదేవిధంగా 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు స్వయం సహాయక సంఘాల మహిళా సంఘాలు జమ ఖాతాలో వి ఎల్ అర్ ప్రస్తుత ప్రభుత్వం క్రమం తప్పకుండా 2023 24 నుండి ఈ ఆర్థిక సంవత్సరం వరకు జమ చేయడం జరుగుతుంది. 2023 -24 సంవత్సరంలో వడ్డే రుణాలు 900 గ్రూపులకు 53 లక్షలు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 966 ఎస్ ఎచ్ జి గ్రూపులకు ఒక కోటి 13 లక్షలు మరియు 2025-26 ఆర్థిక సంవత్సరంలో 1059 స్వయం సహాయక సంఘాలకు రెండు కోట్ల 48 లక్షలు వారి ఎస్ ఎచ్ జి ఖాతాలను నేరుగా జమ చేయడం జరిగింది.అదేవిధంగా 942 ఎస్ హెచ్ జి గ్రూపులకు రెండు కోట్ల 48 లక్షలు రూపాయలు NULM ద్వారా స్వయం సహాయక సంఘాల ఖాతాలలో జమ చేయడం జరిగింది.ఈ ఆర్థిక సంవత్సరం కూడా, అర్హత కలిగిన స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించి మరియు మహిళల ఆర్థిక అభివృద్ధికి పూర్తిస్థాయిలో చేయుత అందించుటకు అదిలాబాద్ మున్సిపాలిటీ మెప్మా సిబ్బంది పూర్తి విధంగా పనిచేస్తుందని తెలియజేయుచున్నాను.ఈ కార్యక్రమంలో బీడీ సీబీఎన్ రాజు , శ్రీనివాస్ , భాగ్యలక్ష్మి మెప్మా సిబ్బంది డ్వాక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి




అమృత్ తెలంగాణ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, తో కలిసి తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2న జరుపుకొనే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిందిగా సూచించారు.తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున జాతీయ పతాకావిష్కరణలో భాగంగా కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, ప్రముఖులకు, పుర ప్రముఖులకు, అతిథులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని, ప్రోటోకాల్ (నిర్వహణ నియమాల)ను అనుసరిస్తూ ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని, జిల్లా ప్రగతిపై రూపొందించే సందేశం కాపీలను సీపీఓ తయారు చేయాలని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. అలాగే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా జరిగే విధంగా విద్యుత్ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా సంబంధిత శాఖల అధికారులు తగు ఏర్పాట్లను ముందస్తు జాగ్రత్తలతో నిర్వహించాలని స్పష్టం చేశారు.

# యువత వ్యాపార రంగంలోకి రావాలి

అమృత్ తెలంగాణ యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించు కోవాలని తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. శుక్రవారం జాతీయ ఎస్సీ, ఎస్టీ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ వ్యాపారవేత్తల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా అభివృద్ధి చెందాలంటే యువత పారిశ్రామిక రంగంలో రాణించాలని, దేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్లు, ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యాపార రంగంలో ముందుకు రావాలని కోరారు. వ్యాపార కేంద్రాలు, పరిశ్రమలు ఎలా ఏర్పాటు చేసుకోవాలి, వ్యాపార నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటనే అంశాలపై చాలా మంది యువతకు సరైన అవగాహన లేదని పేర్కొన్నారు. అలాంటి వారికి మార్గనిర్దేశం చేయడంలో మిక్కి చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. విజయం సాధించిన పారిశ్రామికవేత్తల అనుభవాల నుంచి స్ఫూర్తి పొందడంతో పాటు, వ్యాపారంలో ఎదురైన వైఫల్యాల నుంచి కూడా గుణపాఠాలు నేర్చుకోవాలని సూచించారు. యువతలో వ్యాపార దృక్పథాన్ని పెంపొందించి వారిని సమర్థ ఎంటర్‌ప్రెన్యూర్లుగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు.

# పిట్ట గోడ ఎక్కిన మస్త్ మస్త్ జవానీ



మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. అందానికి అందం ప్రతిభతో యువతరం హృదయాలను గెలుచుకున్న బ్యూటీ అనన్య పాండే. బాలీవుడ్ లో నటవారసురాలిగా ఆరంగేట్రం చేసినా ఒక్కో సినిమాతో నటిగా పరిణతి చెందుతూ ఇప్పుడు సౌత్ లోను ఫాలోవర్స్ ని సంపాదించుకుంది. దేవరకొండ సరసన పాన్ ఇండియన్ మూవీ ఫ్లాపైనా కానీ, అనన్యకు క్రేజ్ తగ్గలేదు. సౌత్ నుంచి ఈ బ్యూటీని మరిన్ని ఆఫర్లు వరించనున్నాయి.. కానీ దానికి కొంత సమయం పట్టొచ్చు. మరోవైపు అనన్యకు యూత్ లో ఉన్న క్రేజ్ దృష్ట్యా పాపులర్ బ్రాండ్స్ తన వెంట క్యూ కడుతున్నాయి. ఇప్పటికే పలు బ్రాండ్స్ కి అనన్య ప్రచారం చేస్తోంది. ఏడాది ప్రచారానికి కోటి పైగా అందుకుంటోందని సమాచారం. ఇప్పుడు అలాంటి ఒక బ్రాండ్ ప్రచారంలో భాగంగా పిట్టగోడ ఎక్కి ఫోజులిచ్చింది. టైట్ ట్రాక్ ధరించి పిట్టగోడపై ఈ సన్నజాజి ఇచ్చిన ఫోజ్ ఇప్పుడు ఇంటర్నెట్ లో గుబులు రేపుతోంది. అనన్య ఫ్యాన్స్ ఈ ఫోటోగ్రాఫ్ ని వైరల్ గా షేర్ చేస్తున్నారు. అయ్యేదెప్పుడు బాస్! బ్రింజాల్ ట్రాక్ లో అనన్య ఒంపు సొంపులు ఒక రేంజులో ఎలివేట్ అయ్యాయంటే బోయ్స్ కితాబిచ్చేస్తున్నారు. ఇక కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఇటీవలే విడుదలైన కేసరి చాప్టర్ 2లో అనన్య పాండే నటనకు మంచి పేరొచ్చింది. బ్రిటీషర్ల పాలనలో జలియన్ వాలాబాగ్ దురంతం అనంతరం జరిగిన కోర్ట్ రూమ్ సన్నివేశాల్ని ఈ సినిమాలో అద్భుతంగా చూపించారని ప్రశంసలు కురుస్తున్నాయి. కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ ఈ సినిమాని వీక్షించి ఇప్పుడు రివ్యూ ఇవ్వడం ఆసక్తి ని కలిగిస్తోంది. అక్షయ్ కుమార్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రను పోషించారు.

# థై స్లిట్ గౌనులో నటి -క్లూజివ్ భంగిమ


మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. మంచు కాంపౌండ్ సినిమా మోసగాడులో నటించింది రూహీ సింగ్. బాలీవుడ్ టు టాలీవుడ్ ఈ భామ కాంటాక్ట్స్ ని మెయింటెయిన్ చేస్తోంది. కానీ రూహీ మోడలింగ్ లో రాణించినంతగా సినిమాలతో రాణించలేదన్నది వాస్తవం. కింగ్ ఫిషర్ క్యాలెండర్ గర్ల్ గా ఫోటోషూట్లతో పాపులరైన రూహీ, ఆ తర్వాత బాలీవుడ్ లో మాధుర్ భండార్కర్ అటుపై వరస చిత్రాల్లో నటించింది. కానీ ఏవీ ఆశించిన సక్సెస్ ని ఇవ్వలేదు. .అయ్యేదెప్పుడు బాస్! చాలా కాలం తర్వాత టాలీవుడ్ లో మోసగాడు చిత్రంతో అడుగుపెట్టింది. రూహీ ఇప్పటికీ హిందీ, తెలుగు చిత్రాల్లో నటించాలని కలలు కంటోంది. కానీ ఆశించిన అవకాశాలేవీ వరించలేదు. రూహీ వెబ్ సిరీస్ లు, మ్యూజిక్ ఆల్బమ్స్ లోను నటించింది. కానీ ఇటీవల ఈ అవకాశాలు కూడా లేవు. ప్రస్తుతానికి మోడలింగ్ అసైన్ మెంట్స్ తో కాలం నెట్టుకొస్తున్న ఈ బ్యూటీ ఇన్ స్టా అభిమానులకు నిరంతర ట్రీట్ ని కొనసాగిస్తోంది. తాజాగా రూహీ రెడ్ హాలి లుక్ ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. థై స్లిట్ ఫ్రాక్ లో రూహీ



రకరకాల భంగిమల్లో చెలరేగిపోయింది. తాజా ఫోటోషూట్ లో ఎక్స్ క్లూజివ్ థై స్లిట్ ఎలివేషన్ కి చెందిన ఫోటోగ్రాఫ్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ గా మారింది. అందాల రూహీ ఈ భంగిమలో చాలా హాలి గా, స్పెషల్ గా ఉందంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. రూహీ 2023లో సోషల్ కరెన్సీ అనే వెబ్ సిరీస్ లో నటించింది. ఆ తర్వాత కొత్త ప్రాజెక్ట్ గురించిన ఎలాంటి సమాచారం రాలేదు.

# కథ విన్నప్పుడే ఆ విషయం ఫిక్సయ్యా

అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని, అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాలతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ శ్రీనిధి శెట్టి. కెజిఎఫ్1, కెజిఎఫ్2 సినిమాలతో మంచి ఫాలోయింగ్ సంపాదించిన శ్రీనిధి ఇప్పుడు టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో శ్రీనిధి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో శ్రీనిధి మీడియాతో మాట్లాడి పలు విషయాలను షేర్ చేసుకుంది. .అయ్యేదెప్పుడు బాస్! కెజిఎఫ్, కెజిఎఫ్2, ఇప్పుడు హిట్3 మూడూ సినిమాలూ హింసతో కూడుకున్నవేనని, కానీ తాను మాత్రం చాలా సాఫ్ట్ అని, వయొలెన్స్ ను తాను వద్దనుకున్నా, వయొలెన్స్ తనను వద్దనుకోవడం లేదని, అయితే హిట్3 సినిమా మొదటి సీన్ నుంచి వయొలెన్స్ గా ఉండదని,



అవసరమైన చోట మాత్రమే ఇందులో యాక్షన్ ఉంటుందని, కెజిఎఫ్ సినిమాలకు హిట్3 సినిమాకు చాలా తేడా ఉందని చెప్పింది. ఈ సినిమా కథ విన్నప్పుడే యాక్షన్ సినిమా అని అర్థమైందని, అప్పుడే ఈ సినిమాకు ఏ సర్టిఫికేట్ వస్తుందని అర్థమైందని, ఈ విషయంలో నానితో ఏ సర్టిఫికేట్ మూవీ చేయడానికి నీకు 16 ఏళ్లు పట్టింది కానీ నేను నాలుగో సినిమాతోనే ఈ ఫీట్ ను సాధించానని చెప్తుంటానని శ్రీనిధి తెలిపింది.




# చీరలో అయేషా అందం..



ఈ స్టిల్ మామూలుగా లేదు ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోన్న పేరు అయేషా ఖాన్. ఒక్క ఐటెం సాంగ్ తో టాలీవుడ్ లో విపరీతమైన క్రేజ్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. మోడల్ గా, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూన్సర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అయేషా ఖాన్ హిందీలో ఓ ఆల్బం సాంగ్ లో నటించింది. ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఈ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో ఐటెం సాంగ్ తో ఒక్కసారిగా అయేషా ఖాన్ అందరి కళ్ళు తనవైపు తిరిగేలా చేసుకుంది. ఆ సాంగ్ లో ప్రస్తుతం సోషల్ లో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com